భాగవతావతరణము

(పద్యనాటిక)

నోరి నరసింహ శాస్త్రి

*

సాహితీ సమితి

గుంటూరు. తెనాలి. రేపల్లె.

భాగవతావతరణము

నోరి నరసింహ శాస్త్రి

[illegible] సమితి

గుంటూరు. తెనాలి. రేపల్లె

ఆంధ్రగ్రంథాలయ ప్రెస్, బెజవాడ

మొదటికూర్పు: జూన్, ౧౯[illegible]

భాగవతావతరణము

వ్యాసుడు

స్వామీ, చిత్తము శాంతి నొందదు
మనఃస్థైర్యంబు క్షీణించె, నా
నా మార్గోన్ముఖమై ప్రవాతహతమౌ
నావం బలెన్ బిట్టు సం
భ్రమించె న్నిజబుద్ధి, యాత్మ కలుష
ప్రస్కన్న మయ్యెం గదే!
ఏమో నీకు కొరంత కల్గె నని
యూహింతున్ జగత్పితృకా!

ఘోరారణ్యమువోలె దుర్గమము నై
కోలాహలం బట్టు ల

ర్ధారూప స్వరవాక్యహీన మయి
పారావారసంకాశ దు

ష్పారం బౌ శ్రుతి నుద్ధరించి వరుసన్
భాగించి శాసింపగా

ప్రారంభించిన నాడు చిత్త మిటు
విభ్రాంతంబు కాదే ప్రభూ!

గంభీరోజ్జ్వల దివ్య రూప మయి
త్వత్కంఠోద్గతం బౌ శ్రుతిన్

సంభావింపగ శక్తి చాలని మనుష్య
వ్రాతముల్ సత్క్రియా

రంభోదక్షుల జేయ భారత మహా
గ్రంథాను సంధాన సం
రంభ వ్యగ్రుడ నైన నా డిటుల
నార్తప్రియతం బొందనే!

చాతుర్వర్ణ్యము ధర్మసూత్రములతో
సంధించి బంధించి వి
ఖ్యాతప్రక్రియ మర్త్యలోకముపయిన్
కల్పాంత మై యుండగా
శ్రౌతస్మార్తవిధానజాతమును
శిష్యవ్రాతముం గూర్చి యా
థా తథ్యంబు పఠింపజేసితిని
తద్ధర్మంబు వేర్వేరుగన్.

ఋగ్వేదంబు పఠించె పైలుడు
యజుర్వేదంబు వైశంపాయనున్

వాగ్విజ్జైమిని సామవేదము
నథర్వంబున్ సుమంతాఖ్యుడున్

ప్రాగ్వృత్తంబుల రోమహర్షణుడు
సంప్రాపించి, నీ యర్థముల్

వాగ్వాదంబుల నేర్పరించితిని
శాస్వశ్యంబు వై యుండగన్.

లోకం బంతయు ధర్మమూల మనుచున్
లోపంబు గావింప నే

నే కార్యంబున గాని, మానసమునం
దే మాత్రమున్ శాంతి యే

లేకుండున్ నియమంబు మామక మనో
లీలాగృహావాస, ల
క్ష్మీకాంతా, మది సంతోసింప వని
శోకా న్నాకు స్పష్టంబుగన్

శాంతం బీ బకీ వనాశ్రమ తరు
చ్ఛాయా నివాసంబు దు
స్సంతాపాపహ మీ సరస్వతీనదీ
శ్రీవ్యా ప్పుతారావ మే
కాంతం బీ మృదు శాద్వలస్థలము
స శ్శైనన్ మన స్సేల యు
శాంతత్తుబ్ధ మహార్ణవంబు పగిదిన్
సంక్షోభముం జెందెడిన్ ?

క్షుబ్ధం బైన మదంతరంగమున
సంక్షోభంబె వే భంగి వి
స్తబ్ధం బై ప్రతిశ్న మీనెడిని...
శిష్యవ్రాతమం దల్లదే
లుబ్ధం బైన వివాదనాదమున
మంథానాచలోన్మథ్యమా
సాబ్ధిం బోలె కలంకితాంత మయి
దృశ్యం బయ్యె నీలోకమున్.

*　　　*　　　*

పైలా, వైశంపాయన,
యేలా వచ్చితిరి మీర! లిదె జైమినియున్
మీలో గలిసె సుమంతుం,
డాలింపడు మాట రోమహర్షణు డైనన్ !

ఏకాంతంబున గురువులు
లోకశ్రేయస్సు గోరి లో జింతింపన్
ఈ కరణి లేని దెన్నడు
నేకతమున విఘ్న మాచరింతురు చెపుడీ!

శు॥ దేహింపకు డింకన్
ఎందే సంశయము కల్గె నేనియు మీ రీ
చందంబున నన్యోన్యము
నిందింతురె? తెల్పు, దేవి నిజవాదంబుల్!

పైలుడు

మేము చేసినతప్పు క్షమింపు మనఘ!
ప్రథమశిష్యుండ గావున బలుకుచుంట

నేడు మాలోన వాడు జనించె - నీవు
ఇం దెవరి కగ్రవిద్య బోధించి తనుచు.

మొదటి శిష్యునిగా జేర్చి ముఖ్యవేద
మిచ్చి హెచ్చుగ న న్నాదరించినావు
నాకు వీ రీయ రగ్రాసనమ్ము, తుదకు
త్రయికి బాహ్యు డీరోమహర్షణుడు కూడ!

వై శం పా య ను డు

యజ్ఞమందు నిలుచు నఖిలధర్మంబులు
యజ్ఞరూపియె పరమాత్మ కూడ
యాగకర్మమూల మా యజుర్వేదంబు
అగ్రగణ్యవేద మగును గాదె!

జైమిని

సామగానము విన్న విశ్వము
సామరస్యముతో వెలుంగును
సామవేదము మించు విద్యయు
స్వామి, ఉన్నదియా ?

సుమంతుడు

ప్రేతభూత పిశాచ ఢాకిని
భీతులైన జనంబులన్
కాతరత్వము మాన్పి వారల
గాచుచుండ సమర్థముల్
జ్ఞాతరాక్షస విఘ్న శాంతులు
శర్మదంబు లథర్వముల్

శాతమంత్రము లా రహస్యము
స్వామి, నాకే యొసంగవా ?
హోత పైలుడు నీ విశంప
కులోద్భవుం డధ్వర్యుడు
ద్గాత జైమిని యయ్యె యాగ
మొకండు సాంతం బా నోకో
భూత మొక్కటి చేయ వీరికి
పూని విఘ్నారంభమున్
చేతు లాడునో నోళ్లు లాడునో
చెప్పవే నే లేనిచోన్.

వై శం పా య ను డు

మంత్రరాజములను మా కుపదేశించి
వీని కిచ్చినావు వికలములను

నీ సమక్షమందె నిందించె మము, వీని
గరువతనము చూడు గురువరేణ్యా!

రోమహర్షణుడు

వేద శాస్త్ర విశేష విహిత ధర్మములు
గురు దయాబ్ధిని కోరి గ్రహించి
అఖిల పురాణేతిహాసవర్గంబు
విశ్వ జనీనమై వెలయంగ జేసి
రమణీయ "జయ" కృతి రచియించినావు
నిరవశేషంబుగా నీ వవి యెల్ల
నా కుపదేశించినావుగా స్వామి!
నీకు నాపై లేదు నిరసనబుద్ధి

ఆదరింతువు నన్ను నాత్మజురీతి
పిప్పిండగా నని వీరలు నన్ను
చేరంగ నీయరు చేరువనైన
వీరందరును జేయు వెఱ్ఱివాదములఁ
ఖండించి ఋజుమార్గగాముల జేయు
నే జేయు యత్నంబు నిష్ఫలం బయ్యె
వినసైన వినరు నే విన్నవించినను
గురువర్య, నాపైన కోపించ కయ్య!
దేశికోత్తమ, నన్ను దీవించవయ్య!

వ్యాసుడు

అపరిమిత మ్మని ధారణ
కుపయోగింపంగ జూచి యొక వేదమ్ము

న్నుపదేశించితి వేరుగ
విపరీతము లయ్యె మీకు వేదార్థములే.

మీ మీ శిష్యులు నిట్లే
మేమో వాదించుకొనుచు నిటు వత్తురదే
నే మీకు ధర్మమార్గము
నేమించిన నది యెరుంగనేర రయితిరే!

ధర్మము మూలము జగతికి
ధర్మ మనుష్ఠించువాడు ధన్యుం డెన్న
కర్మంబు లాచరించిన
ధర్మం బొక్కండె దానితత్త్వము గనుడీ!

దేవా, వీరికి ధర్మమార్గమును
సందేశించి బోధించినన్

నా వాక్యంబులు వీరి చిత్తముల
నానామార్గముల్ పొందెడిన్
ద్యావాభూమి సమస్త భూతతతి
చింతావ్యాకులం బయ్యె నా
భావంబం దుదయించి తెల్పగదవే
వక్తవ్య కర్తవ్యముల్ !

జైమిని

సామశ్రుతివాక్ శ్రావ్యతరం బగు
సంగీతధ్వని శ్రవముల నిండెను
హరి నారాయణ హరి హరి నామం
బాశాంతంబుల మ్రోగెన్.

పైలుడు

సవితృ తేజస్సు నుపమింప జాలు నవ్య
దివ్య తేజస్సు సభమందు దీప్తమయ్యె
ప్రథమ వేదప్రియుండు హిరణ్యగర్భు
డవతరింపగ బోలు స్వయమ్ముగాను.

వైశంపాయనుడు

వేయి తలలు గల్గి విశ్వాత్ము డై వెల్గు
యజ్ఞపురుషమూర్తి యట్లు తోచె
మెరుగుదీగ వోలె మిరుమిట్లు గొలుపుచు
దివమునుండి దిగెడి, తేరి చూడు!

యజ్ఞగంధ మట్టు లతిపవిత్రం బైన
దివ్య సౌరభమ్ము దిశల గ్రమ్మె.

అంతరంగమందు సజ్ఞానము హరించి
వింతరీతి పరమశాంతి గూర్చె!

సు మ ం తు డు

భూతిరేఖా విచిత్రమైన భూరిదేహకాంతితో
చేత యోగదండ మూని చిత్రమంత్రపాత్రమై
భూతపతియె యవతరింపబోలు కృత్తివాసుడై
భూతలంబు జేరె దివ్యమూర్తి మాకు దేశికా!

రో మ హ ర్ష ణు డు

పరమేష్ఠి మానసభవుడు దేవర్షి
సత్తముండు త్రిలోకసతత సంచారి
చంద్రికా మల్లికా స్వచ్ఛ తేజుండు
కృష్ణాజినావృతిప్రియదర్శనుండు

మహతీ విపంచికా మహనీయపాణి
తులసికా మాలి కాద్భుత సౌరభుండు
హరినామ సంకీర్తనాలాపరతుఁడు
దివినుండి తమకయి దిగె నారదుండు
అతని బూజింపగా నాసతి యుండు !

నారదుఁడు

హరి నారాయణ హరి నారాయణ
హరి కృష్ణా హరి హరి కృష్ణా
హరి నారాయణ దురిత నివారణ
హరి హరి కృష్ణా హరి కృష్ణా!

హరే రామ హరే రామ
రామ రామ హరే హరే

హరే కృష్ణ హరే కృష్ణ
కృష్ణ కృష్ణ హరే హరే!

జైమిని

నీ గానామృత నిష్యందంబున
నిండె హృదంతము స్వామీ!
అర్ఘ్యపాద్యముల నానందాశ్రుల
నాచరింతు గొను స్వామీ!

వైశంపాయనుడు

పరమపావని వ్యాసభట్టారకుడె భక్తి
బరిణతుడయ్యె వీరి పాదములకు
గురువు లభిలషింతురి గోష్ఠీప్రసంగంబు
తొలగిపోవ మిపుడు దూరమునకు.

పెలుడు

ధర్మనిశ్చల చిత్తుడు తత్త్వవేత్త
వ్యాసమౌనికి సదె చిత్రి మన్నలార!—
తనువు పులకించె నించుక కనులు చెమ్మ
రించె నీఋషివర్యు బూజించు వేళ.

వ్యాసుడు

నారాయణు నా మదిలో
నారాధించితి కలంచు వ్యాసుల ముదుపన్
నారద, నీ రూపమ్మున
నారాయణు డవతరించినా డని తలతున్.

నారదుడు

ఓమహనీయ ధర్మ వినయోన్నత
చిత్తా, అశేషవేద వే
త్తా, మునివంద్యవృత్తా, జనతా
ఘన సంసృతి తాప మార్పగా
నీమహి బుట్టినట్టి పరమేశ్వర
మూర్తివి జ్ఞానకీర్తి, వే
లా మది వ్యాకులం బయిన
దయ్య వచింపు పరాశరాత్మజా!

వ్యాసుడు

వేదము విభజించితి న
త్యాదరమున గూర్చినాడ నైతిహ్యంబుల్

వేదన విడువదు నామతి,
నేదో కొరవట్టినాడ నెరుగన్ దానిన్.

ఎరుకం దిగిలియు దగులని
పరమరహస్యంబు వోలె ప్రాప్తం బయ్యున్
కరముల కందని యర్థము
కరణి నదో చిత్రవీథి గలవరపరచున్.

కైలాసాగ్రాంకూరిత
బాలేందు విభాభిరామ భాస్వర మగుచున్
నాలో కలుష ధ్వాంతము
దూలించు నొకింత నీ మృదుస్మితకాంతుల్.

చరియింతువు ముల్లోకము
సరసిజబాంధవుని భాతి శ్వాసనునిరీతిన్

పరివర్తింతువు జనముల
నెరిగింపవె నా కొఱంత, నెరుగుదు వెల్లన్.

నారదుడు

ధర్మము లెన్ని యన్నియును
ధారుణిలో వివరించినావు, ని
ష్కర్ములు యోగిసత్తము లకారణ
మెవ్విభు నెల్లవేళలన్
అర్మిలి మ్రొక్కి కీర్తనల నర్చన
సేయుదు రట్టి మాధవున్
ధర్మధురీణ, సన్నుతు లొనర్పవు
దానన లోటు వాటిలెన్.

ఎంత శ్రుతంబు కల్గిన మరెన్ని
సుకర్మము లాచరించినన్

సంతస మంద డా హరి
నిజస్తుతితో తని వందినట్లు, స

ర్వాంతరవర్తియైన పరమాత్ముడు
ప్రీతుడు కాక యున్నచో

శాంతి లభించునే యెదకు
సంతస మబ్బునె మానిచంద్రమా!

వేరుగ ధర్మకర్మములు
విశ్రుతి చేసిన వేళ వర్ణః

ప్రేరిత రూపనామముల
భేదము లెంతురు మూఢమానవుల్

వా రవి యీశ్వరార్పణ శుభంకర
ధ నొనర్చు నట్లుగా
నేరిచి నట్టిచో కలుగనేరదు
సంసృతి చింత వారికిన్.

చిత్తమునందు శ్రీహరిని
జేర్చి భజింపుము, విష్ణులీలలన్
హత్తగ నిమ్ము నీయెడద,
నాత్మ హరిం గను, కృష్ణవర్తినా
యత్తము సేయు నీపలు,
కనంత జనంబు తరించునట్లు లో
కోత్తరకీర్తి జెప్పుము బుధోత్తమ,
భాగవతాఖ్య సంహితన్.

నీరసనాగ్రివర్తి యయి నిత్యము
నృత్యము చేయువాణి పం
కేరుహనాభనామగుణ కీర్తనచే
ముగ్ధనైరి సత్కథా
ధోరణిచేత భాగవతఘూర్ణ్వహాణంబున
నన్నిగాంచు, సం
సారమహార్ధి మగ్నజన సంతతికిన్
శరిన్మై వెలింగెడిన్.

వ్యాసుడు

నారద, శారద నీరద
పారద సితగాత్రి, భక్తి భాస్వచ్చిత్తా,

నారాయణ పుణ్యకథా
ప్రారంభత నిండె నాత్మ యానందముతోన్

భాగవతాగ్రణి, నీదయ
భాగవ తైకాంతగమ్యు పరముం గంటిన్
శ్రీ గోవిందుని లీలల
భాగవతము గోచరించె పరిపూర్ణముగన్!

గంగాప్రవాహ విమలా
భంగుర ధారాళ మగుచు వాక్స్రోత స్సు
ప్పొంగెడి జిహ్వాగ్రంబున
గంగాధరుడై ధరింపగల దెవ్వాడో!

నారదుడు

భాగవతాభ్రగాంగరసభారము
లీల ధరింప, బెంపగా

యోగి వరేణ్యుడౌ శుకుడె యోగ్యుడు
నీకు సుతుండు మోక్షకాం

క్షా గురుబుద్ధి నీదు మది గాంచిన
వెంటనె తా గ్రహించు ఈ

లా గిత దెగుదెంచెనీ భళా,
నిను, భాగవత ప్రభావమున్!

శుకుని పదంబుల చూడుము గజ్జెలు
తకతక ఝుంఝుళ తానక ఝుంఝుళ

నృత్యము సల్పెడి నీ శిష్యులతో
సత్యము హరి తకతై తకతై!

తె దే యోగ

నారాయణ హరి నామం జెప్పుడు
పారాయణతో బాడుదమా
ధంధణ ధణధణ ధాణధణం ధణ
ధంధణ ధంధణ ధం ధం ధం.

హరికీర్తనముల నాలాపించుచు
హరి మురహరి యని యాడుదమా
తక తక తకతక తానక తకతక
తకతక తైతక తకతక తై.

శి ష్యు లు

హరి నారాయణ హరి నారాయణ
హరి నారాయణ అఘహరణా
ధింధమి ధిమిగిమి ధింధిమి ధింధిమి
ధింధిమి ధిమిధిమి ధిం ధిం ధిం.

శు క యో గి

శ్రీవిభు లీలల జితించెదమా
గోవిందుని మది గోరుదమా
శిరమున శ్రీహరి జేర్చెదమా మన
మురహరిపదముల మొక్కెదమా!

శి ష్యు లు

హరి గోవిందా హరి గోవిందా
హరి గోవిందా యదుచందా!

శుకయోగి

కేశవ మాధవ [illegible] మా
[illegible] మా
[illegible] మా
[illegible] మా!

శిష్యులు

మాధవ కేశవ మధుసంహారిణా
శ్రీధర వామన శ్రితాభరణా!

శుకయోగి

నాడు సోమకుడు నలువ మరచు నెడ
మూడు వేదములు ముచ్చిలగా
మేటిరక్కసుని మీనాకృతివై
కీటడగించిన కీర్తిమూర్తి యని

శిష్యులు

సోమకహరణుని స్తుతి సేయుదమా
శ్రీ మీనాకృతి జెప్పెదమా!

శుకయోగి

కోరి సురాసుర కోటు లమృతమును
క్షీరాంభోనిధి జిలుకంగా
కమఠాకృతి నై కవ్వము నమరిచి
అమరుల కొసగడె యమృతం బనుచును

శిష్యులు

కోరి భజింతమె కూర్మాకారుని
వారిధిశయనుని బాడుదమా!

శుకయోగి

వడవడ వడకగ ప్రాణిసంఘములు
పుడమి చుట్టగా బోరి హేమాక్షుడు
వరాహమూర్తిని, వజ్ర దంష్ట్రికల
సురారి జంపిన శూరుం డనుచును

శిష్యులు

వరాహ రూపుని వర్ణించెదమా
పురాణ పురుషుని బొగడెదమా!

శుకయోగి

సురశాత్రవులకు స్తుత భీషణమై
పరమ మంగళము భక్తుల కై
నరకేసరి ఖర నఖ దంష్ట్రాహతి
హిరణ్యకశిపుని హృదిని వ్రచ్చె నని

శిష్యులు

సర్వహారి మూర్తికి నమస్కరింతము
కరాళసుందరు గాంచెదమా !

శుకయోగి

ధృతవటుకుహానాకృతి వామనుడై
హృత బలిరాజ్యం డీహరి యనుచును
భువనరక్షణము పూని మనోహర
త్రివిక్రమాకృతి దీపించడె యని

శిష్యులు

బలిశాసనునకు బ్రణమిల్లెదమా
బలశాసనసఖు బల్కెదమా !

శు క యో గి

భూభారకు లగు భూమీశులకు య
మాభుం డగుచును నలరారెను హరి
కార్త వీర్య కరకాండ జీవముల
కార్తిం గూర్చిన యసమానుం డని

శి ష్యు లు

పరశురాము మది భావించెనమా
హరి హైహయహరు నాడునమా!

శు క యో గి

సేతుబంధమున చెండి దశాస్యుని
సీతం దెచ్చిన శ్రీరామప్రభు
పూరుషులకు బహు మోహన రూపుని
నోరి నృసింహుని నోము వేలు పని

శిష్యులు

సీతారాముల సేవించెదమా
మాతా పితలను మరచెదమా !

శుకయోగి

మురళీ వర రవ మోహిత విశ్వుని
తరళీకృతబృందావన కృష్ణుని
వ్రజయువతీ కృత రాసక్రీడా
భుజ పరిరంభణ భోగి యటంచును

శిష్యులు

కృష్ణా హరి యని కీర్తించెదమా
విష్ణూ హరి యని వేడెదమా !

శుక యోగి

నారాయణ ధృతనానారూపా
నారద వీణా నాదరతా
వ్యాసభాగవత వర్ణితలీలా
వాసితలోక ప్రీతా!

అందరు

హరి నారాయణ హరి నారాయణ
హరి నారాయణ అఘహరణా
మాధవ కేశవ మధుహర రామా
శ్రీధర విష్ణూ శ్రీకృష్ణా!

సమాప్తము

15343